# సేంద్రియ లేబిలింగ్ పథకం (ఒఎల్ఎస్)

**(భాగస్వామ్య హామీ పథకం - పి.జి.యస్)**

**వెర్షన్ 1.0**

## ది ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

**(ఒఫాయ్)**

జి - 8, సేంట్ బ్రిట్టోస్ అపార్ట్మెంట్స్
ఫియరా ఆల్టా, మపూసా, 403 507 గోవా
వెబ్సైట్: www.ofai.org
ఈమెయిల్: admin@ofai.org
ఫోన్: 0832-2255913 ఫ్యాక్స్: 0832-2263305

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. భాగస్వామ్య హామీ పథకం (పి.జి.యస్) అంటే ఏమిటి? | ......... | 3 |
| 2. ఒఫాయ్ గొడుగు కింద పి.జి.యస్ సేంద్రీయ లేబిల్‌ను ఉపయోగించుకోటానికి ధృవీకరణ విధానం | ......... | 4 |
| 3. పి.జి.యస్ ఆర్గానిక్ ఇండియా కౌన్సిల్ - **రైతు ప్రతిజ్ఞ** | ......... | 6 |
| 4. మౌలిక సేంద్రీయ ప్రమాణికాలు | ......... | 8 |
| 5. ఒఫాయ్ పిజియస్ కింద స్థానిక బృందాన్ని ఏర్పాటు చేసే విధానం | ......... | 9 |
| 6. భాగస్వామ్య హామీ వ్యవస్థ (పి.జి.యస్) ఆర్గానిక్ ఇండియా కౌన్సిల్ సాగు భూమి వివరాల పత్రం | ......... | 10 |
| 7. స్థానిక బృందం రికార్డులు | ......... | 19 |
| 8. పి.జి.యస్ ఆర్గానిక్ ఇండియా కౌన్సిన్ సభ్యుల చిరునామా | ......... | 20 |
| 9. ఒఫాయ్ మూడవ పార్టీ విధానం | ......... | 21 |
| 10. ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఒఫాయ్) గురించి | ......... | 22 |
| 11. సంస్థ సభ్యత్వం ధరఖాస్తు ఫారం | ......... | 23 |

# భాగస్వామ్య హామీ పథకం (పి.జి.యస్) అంటే ఏమిటి?

తమ వ్యవసాయ క్షేత్రాలకు, ఉత్పత్తులకు, సేంద్రియ ధృవీకరణ కోసం భాగస్వామ్య హామీ పథకాన్ని (పి.జి.యస్‌ని) అవలంబించదలుచుకున్న తమ సభ్యులకోసం మౌలిక పత్రాలు, విధానం కలిగి ఉన్న ఈ చిన్న పుస్తకాన్ని ప్రచురించుటం "ఒఫాయ్" కి సంతోషదాయకంగా ఉంది.

పి.జి.యస్ అని పిలవబడుతున్న ఈ విధానాన్ని ఇటీవలే అవలంబించడం మొదలయ్యి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. దీనిని బ్రాసిల్, అమెరికా, న్యూజిలాండ్ దేశాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో సేంద్రియ రైతులు అవలంబించే ప్రధాన ధృవీకరణ విధానంగా ఇది రూపుదిద్దుకోనుంది. దీనితో అత్యంత ఖర్చుతో కూడుకున్న మూడవ పార్టీ తనిఖీల భారం నుంచి రైతులు విముక్తం కానున్నారు.

పి.జి.యస్‌తో ధృవీకరణ ప్రక్రియపై సేంద్రియ రైతులు పట్టును తిరిగి సాధించనున్నారు. అంతేకాకుండా మూడవ పార్టీ ధృవీకరణ విధానంతో పోలిస్తే నాణ్యత హామీ విషయంలో ఎంతో నమ్మదగిన సమర్ధమైన విధానమిది. మూడవ పార్టీ విధానం తూతూ మంత్రంగా ఉంటుందని, నామ మాత్రంగా ఉంటుందని, అసమర్ధమైనదని, కొన్ని సార్లు అవనీతితో కూడుకున్నదని అందరికీ తెలుసు. (ఒఫాయ్ తన సభ్యులకు మూడవ పార్టీ ధృవీకరణను కూడా అందిస్తుంది. అయితే ఒఫాయ్ చేపట్టే ఈ విధానంలో బయటినుంచి వచ్చి ధృవీకరణ చేసే వారు స్వయంగా సేంద్రియ రైతులై ఉండాలి. తన విధానంలో క్షేత్రం ఉత్పత్తులను ధృవీకరించేవారిగా సేంద్రియ రైతులు కాని వారిని అంగీకరించదు.)

మూడవ పార్టీ విధానంతో పోలిస్తే పి.జి.యస్‌లో ఎన్నో మంచి అంశాలు ఉన్నాయి. వీటి కారణంగా ప్రవేశపెట్టిన ప్రతి చోటా రైతులు ఎంతో ఉత్సాహంతో దీనిని అనుసరిస్తున్నారు.

1. దీనిలో విధానాలు చాలా సరళమైనవి. పత్రాలు మౌలికమైనవి. అన్ని పత్రాలు సంబంధిత రైతుల భాషలో ఉంటాయి.
2. క్షేత్ర తనిఖీదారులు అక్షరాస్యులు కాని సందర్భంలో వీడియో ద్వారా తనిఖీ చెయ్యడానికి, జవాబులను మౌఖికంగా రికార్డు చేసి సి.డిలలో రాయడానికి పి.జి.యస్ అవకాశాలు కల్పిస్తుంది.
3. క్షేత్ర తనిఖీదారులు అదే గ్రామంలో ఉంటారు. కాబట్టి తనిఖీ చేసే క్షేత్రంలో రోజువారీ జరిగే పనుల గురించి అవగాహన ఉన్న వ్యక్తులే క్షేత్ర తనిఖీ చేసినట్లు అవుతుంది.
4. ధృవీకరణ ప్రక్రియ అందుబాటులో లేని సన్న, చిన్న తరహా రైతులకు పి.జి.యస్ విధానం బాగా సరిపోతుంది.
5. పట్టణాలలో ఉంటూ తమ సేవలకు పెద్ద మొత్తాలలో రుసుం వసూలు చేసే ధృవీకరణదారుల (వీళ్ళలో చాలా మంది రైతులు కారు) చేతుల నుంచి క్షేత్ర ధృవీకరణ తిరిగి రైతుల చేతులలోకి వచ్చేస్తుంది.
6. పి.జియస్ వ్యక్తిగత జ్ఞానం, నమ్మకం మీద ఆధారపడి ఉంది. వ్యవసాయ క్షేత్రం, కుటుంబం గురించి పరిచయం లేని ధృవీకరణదారులు చేసే తనిఖీలో ఉండేటంత కాగితం పని పి.జి.యస్‌లో ఉండదు.

ఈ కారణాల వల్లే కాకుండా ఇతర కారణాల వల్ల కూడా సేంద్రియ వ్యవసాయ క్షేత్ర ధృవీకరణకు ప్రపంచ వ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయ ఉద్యమాల అనుభవాల నుంచి అందరూ కోరుకుంటున్న విధానంగా పి.జి.యస్ ముందుకు వస్తోంది. పి.జి.యస్‌ని ప్రస్తుతం ఐ ఎఫ్ ఓ ఎ ఎం, ఎఫ్ ఎ ఓ లు గుర్తించాయి. భారత ప్రభుత్వం దీనిని గుర్తించే ప్రక్రియలో ఉంది.

పి.జి.యస్‌ని ప్రవేశపెట్టడంతో తమ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ పొందటంలో కష్టాలు ఉన్నాయనేది గత అనుభవం అవుతుంది.

**క్లాడ్ అల్వారిస్**
డైరక్టర్
కేంద్ర సెక్రటేరియట్ (ఒఫాయ్)

# ఒఫాయ్ గొడుగు కింద పి.జి.యస్ సేంద్రియ లేబిల్‌ను ఉపయోగించుకోటానికి ధృవీకరణ విధానం

ఒక గ్రామంలో లేదా కొన్ని గ్రామాలలో బృందాలుగా సంఘటితమయ్యి, పని చేయగల రైతులు, గిరిజనులు, స్థానిక ప్రజలకు మాత్రమే ఈ ధృవీకరణ విధానం వర్తిస్తుంది. బృందాలలో చేరలేని వ్యక్తిగత రైతులు ఒఫాయ్ క్షేత్ర అంచనాదారుల ద్వారా మూడవపార్టీ అంచనాని ఎంచుకోవలసి ఉంటుంది.

## I వ్యక్తిగత వ్యవసాయ కుటుంబ బాధ్యతలు

1. స్థానిక బృందం (ఎల్ జి)లో చేరి ఒఫాయ్ సాధారణ సభ్యులుగా నమోదు చేసుకోవాలి.
2. ఒఫాయ్ / ఎఫ్ ఎ ఒ పత్రం (సాధ్యమైతే) నింపాలి.
3. ఒఫాయ్ మౌలిక ప్రామాణికాల పత్రాన్ని చదవాలి (లేదా చదివించుకోవాలి) (అన్ని పి.జి.యస్ పత్రాలు ఇంగ్లీషు, హిందీ, తెలుగు ఇతర ప్రాంతీయ భాషలలో ఉన్నాయి. వీటిని ఒఫాయ్ కేంద్ర సెక్రటేరియట్ నుంచి పొందవచ్చు)
4. ప్రతిజ్ఞను చదివి, దాని పై సంతకం చేయాలి, దానిని స్థానిక బృంద కన్వీనరుకి అందచేస్తారు, వారు దానిని సంబంధిత ఫైలులో దాఖలు చేస్తారు.

## II స్థానిక బృందం బాధ్యతలు

1. స్థానిక బృంద సభ్యులందరికీ ఒఫాయ్ / ఎఫ్ ఎ ఒ ప్రతిని నింపి, పూర్తి చేయాలి.
2. మౌలిక ప్రామాణికాల పత్రం రైతు కుటుంబానికి అర్థం అయ్యిందో లేదో నిర్ధారించుకోవాలి.
3. క్షేత్ర సందర్శనలకు "తోటి అంచనాదారుల బృందాన్ని" స్థానిక బృందం ఏర్పాటు చేస్తుంది (ప్రతి సందర్శనలో కనీసం ముగ్గురు సభ్యులు ఉండాలి) తోటి అంచనాదారుల బృందం తమ సందర్శనలో సరళీకృతం చేసిన పత్రాన్ని ఉపయోగిస్తుంది; లేదా అవసరమైన చోట, అవకాశం ఉన్న చోట వీడియో ద్వారా ఇంటర్వ్యూ చేస్తారు. (స్థానిక బృందంలోని తమ తోటి వాళ్ళు, తోటి రైతుల వ్యవసాయ క్షేత్రాన్ని తనిఖీ చేయటాన్ని "తోటివారి అంచనా" అంటారు.)
4. అంచనా వేసిన పత్రంపై తోటి అంచనాదారుల బృందం సంతకం చేస్తుంది. దీనిని చదవటానికి, దీనిపై చర్చించడానికి స్థానిక బృందంలో అందరికీ అందుబాటులో ఉంచుతారు.
5. రైతు కుటుంబాన్ని సేంద్రియమైనదిగా గుర్తించే నిర్ణయాన్ని స్థానిక బృందం తీసుకుంటుంది. ఒకవేళ తిరస్కరించినట్లయితే తమ పద్ధతులను ఎలా మెరుగు పరుచుకోవాలో / సేంద్రియ విధానం వైపు ఎలా మారాలో మార్గదర్శకత్వం చేస్తారు.
6. దరఖాస్తులు, ప్రతిజ్ఞ పత్రాలతో పాటు వ్యవసాయక్షేత్రాలపై క్రోడీకరించిన సమాచారాన్ని కేంద్ర సెక్రటేరియట్‌కి అందచేస్తారు, ఇది తిరిగి వీటిని ప్రాంతీయ కౌన్సిల్ ముందు ఉంచుతుంది. ఒఫాయ్‌కి సంబంధించినంత వరకు జాతీయ స్టీరింగ్ సంఘం ప్రాంతీయ కౌన్సిల్‌గా ఉంది.

7. జ్ఞానాన్ని పంచుకోవడానికి, కొత్త సభ్యులకు నేర్పటానికి, సేంద్రియ వ్యవసాయ విస్తరణను ప్రోత్సాహించడానికి స్థానిక బృందం క్రమం తప్పకుండా సమావేశమవుతుంది. ఈ సమావేశాల వివరాలను చిన్న పుస్తకంలో క్లుప్తంగా నమోదు చేయాలి.

**III ప్రాంతీయ కౌన్సిల్ (ఒఫాయ్ జాతీయ స్టీరింగ్ సంఘం) బాధ్యతలు**

1. క్రోడీకరించిన పత్రంలో సమాచారం అంతా ఉందో లేదో చూస్తుంది, అవసరమైతే వ్యాఖ్యానాలు చేస్తుంది.
2. స్థానిక బృందాలను గుర్తిస్తుంది.
3. తనిఖీలో స్థానిక బృందం ప్రామాణికాలను ఉల్లంఘించినట్లు కనబడితే దాని గుర్తింపును రద్దు చేస్తుంది.

**IV పి.జి.యస్ భారతీయ సంఘం (ఒఫాయ్‌తో సహా 14 సభ్యులు) బాధ్యతలు**

1. స్థానిక బృందాలకు సంబంధించి అన్ని రికార్డులను నిర్వహిస్తుంది.
2. ప్రతి స్థానిక బృందానికి ఒక గుర్తింపును (ఐడి) ఇస్తుంది.
3. గుర్తించిన అన్ని సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించి సమాచార క్రోడీకరణకు ఎస్ ఎం ఎస్ / ఇంటర్నెట్ సౌకర్యం కల్పించటం
4. పిజియస్ ఆర్గానిక్ ఇండియాకి సంబంధించి వెబ్‌సైట్ డేటాబేస్‌ని నిర్వహిస్తుంది.

# పి.జి.యస్ ఆర్గానిక్ ఇండియా కౌన్సిల్

## రైతు ప్రతిజ్ఞ

అనే నేను ______________________________ రాష్ట్రంలోని ______________________________

______________________________ గ్రామస్తుడిని / భాగస్వామ్య హామీ వ్యవస్థ (పి.జి.యస్) కింద సేంద్రీయ రైతుగా నన్ను నేను నమోదు చేసుకోవాలని భావిస్తున్నాను. నేను స్థానిక నెం. ____________________ లో సభ్యుడిని / సభ్యురాలిని కావాలనుకుంటున్నాను.

నేల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు, నా కుటుంబానికి, సమాజానికి మేలు చేసేందుకు నా సాగుభూమిలో సేంద్రియ ప్రమాణాలను పాటిస్తానని నేను ప్రమాణం చేస్తున్నాను.

1. అందువల్ల క్రిమిసంహారక మందులు, పురుగు మందులు, రసాయనిక ఎరువులు లేదా మరే ఇతర రూపాల్లో రసాయనిక పదార్థాలను నేను వాడను.
2. సాధ్యమైనంతవరకు సేంద్రియ పదార్థాలను (దేశీయ మొక్కలు, జంతువుల వ్యర్థాలు) మాత్రమే వాడతాను. అయితే జన్యుపరంగా మార్పిడి చేసిన జీవపదార్థాలను ఎన్నటికీ వాడను.
3. స్థానిక జీవావరణాన్ని, జీవవైవిధ్యాన్ని పరిరక్షించే సాగు పద్ధతుల ద్వారా నేలను సమర్థవంతం చేసేందుకు నేను కృషి చేస్తాను.
4. నా వ్యవసాయంలో జీవవైవిధ్యాన్ని ప్రోత్సహిస్తాను, సహజ వనరుల పరిరక్షణకు కృషి చేస్తాను.
5. నా పశువుల సంక్షేమానికి తోడ్పడే విధంగా వాటిని సంరక్షిస్తాను.
6. నా పొలం కలుషితం కాకుండా తగు ప్రత్యేక పద్ధతుల ద్వారా నిరోధించేందుకు కృషి చేస్తాను.
7. పొలంలో కానీ, నిల్వ సమయంలో, రవాణాలో, అమ్మే సమయంలో సేంద్రియేతర పద్ధతులలో పండించిన ఉత్పత్తులతో సేంద్రియంగా పండించినవి కలుషితం కాకుండా చూస్తాను.
8. ఆమోదించిన / గుర్తించిన భూమిపై పండించిన వాటిని సేంద్రీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆ పద్ధతుల్లో పండించితేనే సేంద్రీయ పదార్థాలుగా అమ్ముతాను.
9. నాకు అంతగా నమ్మకం లేని ఉత్పత్తిని వాడే ముందు స్థానిక సంఘాన్ని సంప్రదిస్తాను.
10. ప్రమాణాలు, సేంద్రీయ ఉత్పత్తి పద్ధతుల్లో నాకున్న పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు, పంచుకునేందుకు తోటి రైతులతో కలిసి పని చేస్తాను. సమావేశాలకు హాజరవుతాను.
11. ఇతర క్షేత్రాల రైతుల చర్చలలో సంఘ నిబంధనల మేరకు పాల్గొంటాను.
12. స్థానిక సంఘం పరిధిలో గమనించిన అతి చిన్న సేంద్రీయ ప్రమాణ ఉల్లంఘనైనా సరిదిద్దేందుకు ప్రయత్నిస్తాను.
13. నా ధృవీకరణ హోదాకు సంబంధించి స్థానిక సంఘం నిర్ణయం తుది నిర్ణయంగా నేను అంగీకరిస్తాను.

నేను ______________________________ తేదీన చివరిసారిగా నా పొలంలో రసాయనిక ఎరువులు, పురుగుల మందులను వాడాను. ఆ తర్వాత నుండి అటువంటివి మానేసాను అని ప్రకటిస్తున్నాను.

దరఖాస్తులో పేర్కొన్న సమాచారం అంతా వాస్తవం, సరైనది. మార్పులు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని నమోదు చేస్తాను.

రైతు పేరు

సంతకం లేదా వేలి ముద్ర

తేది

స్థానిక సంఘం ఐ డి

సాక్షి పేరు

సాక్షి సంతకం లేదా వేలి ముద్ర

తేది

సంప్రదించిన సమాచారం

# మౌలిక సేంద్రియ ప్రమాణికాలు

ఈ క్రింద తెలపబడిన సేంద్రియ విజ్ఞానానికి సంబంధించిన మూల సూత్రాలను OFAI సంస్థ తమ వద్ద క్రోడీకరించబడిన సేంద్రియ వ్యవసాయ సూత్రాల నుండి సేకరించబడినవి. ఇవి IFOAM 2005 సూత్రాలకు / NSOP సూత్రాలకు అనుసంధానించబడినవి. సేంద్రియ వ్యవసాయదారులు OFAI PGSలో చేరటానికి ఈ జ్ఞానం సరిపోయి తను పండించిన సేంద్రియ ఉత్పత్తులను అమ్ముకోగలిగిన అతను / ఆమె OFAI సూత్రాలను క్షుణ్ణంగా చదవవలిసిన అవసరం ఎంతయినా ఉంది.

1 OFAI సేంద్రీయ రైతులు తమ నేల / మట్టిని సజీవమైనదిగా భావిస్తారు. మొక్కలకు ఆహారాన్ని అందించే పద్ధతిని కాక భూమి సారాన్ని జీవవైవిధ్య సహకారంతో అందించేందుకు దృష్టిని కేంద్రీకరిస్తారు. OFAI సేంద్రియ రైతులు ఎప్పుడూ మొక్కల కోసం రసాయనిక ఎరువులు / క్రిమి సంహారక తెగుల నివారణ మందులు వాడరు. అన్ని రకాల జన్యుమార్పిడి సంబంధిత పంటలు కూడా నిషేధించబడినవి.

2 కేవలం సేంద్రియ ఎరువులు మాత్రమే ఉపయోగిస్తారు. వ్యవసాయ క్షేత్రంలో జంతు / జీవ / వ్యవసాయ వ్యర్థాలు / పచ్చిరొట్ట ఎరువులు అంగీకరించబడిన సాంప్రదాయక ధాతువులను, పంచగవ్య, అమృతపాని లాంటి మేలు చేసే సూక్ష్మజీవులను అందించే వాటిని వాడవచ్చు.

3 పంటలలో వచ్చే చీడపీడల నియంత్రణకు సాంప్రదాయక అంటే జీవ సంబంధిత పురుగులను పారదోలే పద్ధతులు, వేప సంబంధిత మందులు, ఎర పంటలు, మిశ్రమ పంటలు, పంట మార్పిడి వంటి పద్ధతుల సహకారంతో చేసుకోవాలి. రసాయనిక తెగులు/కలుపు నివారణ మందులు వాడకూడదు.

4 విత్తన శుద్ధి కోసం సాంప్రదాయక పద్ధతులైనటువంటి సేంద్రియ పదార్థాలైన బూడిద, ఆవు మూత్రం, బీజామృతం వంటివి వాడాలి. విత్తనాలను రసాయనాలతో శుద్ధి చేయకూడదు.

5 సాధ్యమైనంత వరకూ విత్తనాలు / అంటుమొక్కలు / పిలకలు స్థానిక జాతులకు సంబంధించినవై ఉండాలి. విత్తనం స్వంతముగా తయారుచేసుకొని ఉండాలి లేదా వేరొక సేంద్రియ వ్యవసాయ క్షేత్రం నుండి వచ్చినదై ఉండాలి.

6 సేంద్రియ వ్యవసాయ భూములు, రసాయనిక వ్యవసాయ భూములకు స్పష్టమైన వ్యత్యాసం కల్పించాలి. రైతు తన సేంద్రియ భూమిలోకి పొరుగు రైతు వాడే రసాయనాలు ఏవీ ప్రవేశించలేదని హామీ ఇవ్వాలి. ఇందు కోసం తన వ్యవసాయ భూమి వేరొకరి భూమికి కొంత విరోధక స్థలం (స్థానిక మొక్కలతో) ఏర్పరచుకోవాలి.

7 వ్యవసాయానికి వాడుతున్న నీరు కాలుష్యరహితమై ఉండాలి. అందుకు గాను బావులు, నదులు, ఉపనదులు, కాలవలను అన్ని రకాల కాలుష్యాల నుండి సంరక్షించుకోవాలి. ప్రక్క చేల నుండి తన చేనులోకి కలుషిత నీరు రాకుండా రైతు కాపాడుకోగలగాలి.

8. వ్యవసాయ ప్రణాళిక తయారు చేసుకొనేటప్పుడే నేల / మట్టి కోతను నివారించే పద్ధతులు అనిసందించేందుకు వీలు చేసుకోవాలి.

9. వ్యవసాయ భూమిపై ఆధారపడిన జీవరాసులు / సంపదను సంరక్షించి, మానవ విలువలతో కూడినట్టి దయార్థ్ర దృష్టితో చూడాలి.

10. అనివార్యమైన చోట మాత్రమే తప్ప మిగితా సందర్భాలలో వ్యవసాయ వ్యర్థాలను కాల్చకూడదు.

11. సేంద్రియ వ్యవసాయ భూమిలో వాడే ముందు వ్యవసాయ పనిముట్లను శుభ్రపరచాలి.

12. పంట సేకరణ, తరలించటానికి వాడే సంచులు, నిల్వ చేసుకొనే వస్తువులు శుభ్రమైనవి అయివుండి వాటికి "సేంద్రియ పదార్థం మాత్రమే" అనే గుర్తు కలిగి ఉండాలి. ఈ సంచులూ, నిల్వ చేసుకొనే వస్తువులను ముందెన్నడూ రసాయనిక పదార్థాలు / పంటలను నిల్వ చేయాటానికి వాడి ఉండకూడదు.

13. ధాన్యం నిల్వ చేయటానికి సాంప్రదాయక పద్ధతులు సాధనాలను అంటే వేపాకు, బూడిద వంటి వాటిని ప్రోత్సహించాలి.నిల్వ తరలించేటప్పుడు సేంద్రియ పంట / పదార్థం కేవలం సేంద్రియంగానే ఉంచటానికి జాగ్రత్త వహించాలి.

14. రైతు వ్యవసాయ సంబంధిత ప్రక్రియలన్నింటినీ రాతపూర్వకంగా ఒక డైరీలో భద్రపరచాలి. రైతు తన భూమిలో జరిగిన అమ్మకం కొనుగోళ్ళకు సంబంధించిన రసీదులను / బిల్లులను కూడా భద్రపరచాలి.

15. రసాయనిక పదార్థాలను వాడటం మానిన తరువాత 36 నెలల వరకు మార్పు చెందే కాలంగా పరిగణిస్తారు. అంతవరకు ఈ కాలవ్యవధిని "మారుతున్న కాలం / మార్పు చెందుతున్న కాలంగా", దాని ద్వారా వచ్చిన పదార్థాన్ని "మార్పు చెందుతున్న" అన్న పదాలు వాడాలి.

# ఒఫాయ్ పిజియస్ కింద స్థానిక బృందాన్ని ఏర్పాటు చేసే విధానం

1. సేంద్రియ రైతుల 'స్థానిక బృందాన్ని' తయారు చేసే చొరవను ఏ రైతు అయినా తీసుకోవచ్చు. స్థానిక బృందాలను ఏర్పాటు చెయ్యటానికి గాని, లేదా ఆ ప్రాంతంలో స్థానిక బృందంగా వ్యవహరించటానికి గాని గ్రామస్థాయి సంఘాలకు, రైతు సంఘాలకు, స్వయం సహాయక సంఘాలకు, స్వచ్ఛంద సంస్థలకు పి.జి.యస్ అవకాశం కల్పిస్తుంది.

2. స్థానిక బృందంలో అయిదుగురు కంటే ఎక్కువ సభ్యులు ఉండాలి. ఇది కూడా స్థానికమైనదిగా ఉండాలి. సభ్యులందరూ ఒకరికొకరు తెలిసి ఉండాలి, ఒకరి వ్యవసాయ క్షేత్రాలు మరొకరికి తెలిసి ఉండాలి. స్వచ్ఛంద సంస్థలు, వినియోగదారుల సంఘాల సభ్యులను చేర్చుకోటానికి వీలుగా స్థానిక బృంద సభ్యత్వాన్ని విస్తరింప చేయవచ్చు. ఇలా సభ్యులుగా ఉన్న వారు అంచనా నివేదికలు రాయటంలో, రికార్డుల నిర్వహణలో, తనిఖీ తారీఖులను ఖరారు చేయటంలో, ప్రాంతీయ కౌన్సిల్‌తో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలలో, రికార్డులు భద్రపరచటం వంటి వాటిల్లో స్థానిక బృందానికి సహాయం చేయవచ్చు.

3. స్థానిక బృందం ఏర్పడిన తరువాత, లేదా గుర్తింపు పొందిన బృందం సంసిద్ధంగాను, అందుబాటులో ఉంటే అది ఉత్తర ప్రత్యుత్తరాలకు అనువుగా ఒక చిరునామాను, టెలిఫోనుని కలిగి ఉండాలి. స్థానిక బృందం బాక్స్ ఫైలులో సభ్యులందరి పేర్లు, చిరునామా స్పష్టంగా రాసి ఉంచాలి.

4. ఆ తరువాత (ఒఫాయ్ పిజియస్‌కి సంబంధించినంతవరకు) ముఖ్యమయినది ఇచ్చిన సమాచారం తనిఖీ చేయించుకోవడం. ఒఫాయ్ యాజమాన్య కమిటీ, జాతీయ స్టీరింగ్ కమిటీ, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ లేదా రాష్ట్ర సెక్రటేరియట్, ఒఫాయ్ సలహాదారులు, లేదా సాంకేతిక విజ్ఞాన వనరుల కేంద్రాలు, ఒఫాయ్ ఆమోదం పొందిన కన్సల్టెంట్లు స్థానిక బృందంలో ఒకరిద్దరికి తెలిసి ఉంటే ఇది బాగా జరుగుతుంది.

5. సేంద్రియ వ్యవసాయాన్ని ఆచరిస్తున్న వారందరూ సేంద్రియ వ్యవసాయ రైతుల ప్రతిజ్ఞ చేసేలా, అందించిన పత్రాలను చదివి, అర్ధం చేసుకునేలా బాధ్యత స్థానిక బృందానిది. ఈ పత్రాలు ఆయా రాష్ట్రాలకు సంబంధించిన భాషలలో అందుబాటులో ఉంచేలా చూసే బాధ్యతని రాష్ట్ర సెక్రటేరియట్లు లేదా వాలంటీర్లు చేపడతారు.

6. తరువాత దశ రైతు క్షేత్రాన్ని అంచనా వేయటం. ఇలా తనిఖీ చేసే సమయంలో కనీసం ముగ్గురు స్థానిక బృందం సభ్యులు ఉండాలి. ఒఫాయ్ రూపొందించిన 'తోటి వారి అంచనా పత్రాన్ని' ఉపయోగించి ఈ 'తోటివారి అంచనాని' చేపడతారు. ఈ పత్రాలలో సమాచారాన్ని పొందుపరచవచ్చు లేదా లాప్‌టాప్ (కంప్యూటర్)లో నేరుగా సమాచారాన్ని నింపవచ్చు. ఒఫాయ్ వెబ్‌సైట్ నుంచి ఈ పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, లేదా కేంద్ర సెక్రటేరియట్‌కి రాసి ఈమెయిల్ ఎటాచ్‌మెంట్‌గా తెప్పించుకోవచ్చు. క్షేత్ర సందర్శన ముగిసిన తరువాత అంచనా నివేదికను నింపి ముగ్గురు సభ్యులు సంతకాలు చేయాలి. రాయటంలో ఇబ్బంది ఉంటే రైతుతో వీడియో ఇంటర్వ్యూ చేసి ఆ తరువాత సిడిలోకి మార్చాలి.

7. ఆ తరువాత ప్రతి అంచనా నివేదికతో పాటు రైతులను 'సేంద్రియ రైతులుగా' ధృవీకరించటానికి తీసుకున్న నిర్ణయం, రైతుల పేర్లు, చిరునామాలను ప్రాంతీయ కౌన్సిల్‌కి స్థానిక బృందం పంపించాలి. (ఒఫాయ్‌లో ఈ రికార్డులను జాతీయ స్టీరింగ్ సంఘంలోని స్టాండింగ్ కమిటీ ముందు ఉంచుతారు.)

## స్థానిక బృందం పనితీరు

8. స్థానిక బృందం తమ వ్యవహారాలను నిర్వహించుకోవటానికి తమదైన నియమ నిబంధనలను రూపొందించుకుని, అమలు చేసుకోవటాన్ని పి.జి.యస్ అనుమతిస్తుంది. ఈ విధానాలను సభ్యులు తమ మొదటి సమావేశంలోనే చర్చించుకుని ఒక పుస్తకంలో రాసుకోవాలి. స్థానిక బృందంలో కొత్త సభ్యులు చేరినప్పుడు ఇవి వారికి సహాయకరంగా ఉంటాయి. ఇతర పి.జి.యస్ బృందాలు రూపొందించుకుని అమలు చేస్తున్న మంచి విధానాలను కూడా స్థానిక బృందాలు అవలంబించవచ్చు. దీనికోసం కోరిన మీదట ఆయా ప్రాంతాలలో బాగా పని చేస్తున్న పి.జి.యస్ బృందాల వివరాలను అందచేయటానికి ఒఫాయ్ కేంద్ర, రాష్ట్ర సెక్రటేరియట్లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి.

9. ప్రతి సమావేశం పద్ధతి ప్రకారం నిర్వహించుకుని, మినిట్స్ పుస్తకంలో రాస్తుండాలని సిఫారసు చేస్తున్నాం. సూచించిన విధంగా వీటిని నిర్వహిస్తున్నారో లేదో చూడటానికి ఈ రికార్డులు తనిఖీ చేయవలసిందిగా ఒఫాయ్ కేంద్ర సెక్రటేరియట్ సిబ్బంది కోరుతుంటారు.

# భాగస్వామ్య హామీ వ్యవస్థ (పి.జి.యస్) ఆర్గానిక్ ఇండియా కౌన్సిల్

## సాగు భూమి వివరాల పత్రం (తోటివారి అంచనా పత్రం)

(స్థానిక సంఘానికి చెందిన కనీసం ఇద్దరు సభ్యులు ఈ నివేదికను పూరించాలి. అంచనా వేస్తున్న భూమి యాజమాని ఎట్టి పరిస్థితిలోను అంచనా బృందం సభ్యులై ఉండకూడదు.)

ధరఖాస్తుదారుని వివరాలు (సాధ్యమైన చోట పెద్ద అక్షరాలు వాడండి)

| | | | |
|---|---|---|---|
| **1.** | రైతుల పేర్లు (వ్యవసాయ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే (విధాన నిర్ణయాలు తీసుకునే) కుటుంబసభ్యులు అందరితో సహా) | | |
| **2.** | తనిఖీ సమయంలో భూమి యాజమాని/మేనేజర్ అక్కడే ఉన్నారా? (లేనట్లయితే తనిఖీ జరపకూడదు. మరో తేదీని నిర్ణయించుకొని జరపాలి. | ☐ అవును | ☐ కాదు |
| **3.** | సంప్రదించవలసిన చిరునామా : | | |
| **4.** | స్థానిక సంఘంపేరు/గుర్తింపు సంఖ్య | | |
| **5.** | ప్రాంతీయమండలి పేరు/గుర్తింపు సంఖ్య | | |
| **6.** | తనిఖీ పద్ధతి | ☐ కొత్తది<br>☐ రెన్యువల్ | ☐ మార్పులో ఉన్నది |
| **7.** | ఎ) భూమితో రైతుకు ఉన్న సంబంధం | ☐ సొంతం<br>☐ లీజు | ☐ పంటలో వాటా/కౌలుదారు |
| | బి) ప్లాటు/పొలం సర్వే నంబరు | | |

## నేపధ్య సమాచారాం

| | | | |
|---|---|---|---|
| 8. | వచ్చేపంటకి ముందు 36 నెలల (నుండి) ఆ భూమిలో నిషేధిత రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, పురుగుమందులు వంటివి వాడలేదని రైతులు ఖచ్చితంగా చెప్పగలరా? (సేంద్రియ వ్యవసాయానికి మారుతున్న పొలాలకు 'వర్తించదు' అన్న బ్లాక్‌లో టిక్ చేయాలి.) | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 9. | ఒక ఎరువు లేదా పురుగుమందు ఆమోదంపొందినదా, లేదా, సేంద్రియ పద్ధతులకు యోగ్యమైనదా కాదా అని తాను ఎలా తెలుసుకున్నదీ రైతు మీకు చెప్పగలరా? | | |
| 10. | రైతు సేంద్రియ వ్యవసాయం ఎక్కడ నేర్చుకున్నారు? | | |
| 11. | సేంద్రియ వ్యవసాయం చేయాలని నిర్ణయించుకోవడానికి ముఖ్య కారణాలు ఏమిటి? | | |
| 12. | పి.జి.యస్ మౌలిక సేంద్రియ ప్రమాణాల పత్రం రైతు మీకు చూపించారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

## పంట ఉత్పత్తి వివరాలు

| | |
|---|---|
| 13. | సాగుచేస్తున్న మొత్తం ప్లాట్లు ఎన్ని? |
| 14. | ఒక్కొక్క ప్లాటు విస్తీర్ణం ఎంత? |
| 15. | సాగుచేస్తున్న మొత్తం ప్రాంత విస్తీర్ణం ఎంత? |
| 16. | ఎంత భూమిని సేంద్రియ వ్యవసాయంచేస్తున్నదిగా గుర్తించాలని రైతు కోరుకుంటున్నారు? |
| 17. | ఎంత ప్రాంతాన్ని సేంద్రియ వ్యవసాయానికి మారుతున్న భూమిగా గుర్తించాలని కోరుతున్నారు? |

| | | | |
|---|---|---|---|
| 18. | రసాయనిక పద్ధతులలో (సమాంతరంగా) సాగు చేసే భూమి విస్తీర్ణం ఎంత? | | |
| 19. | పోల్చి చూసేందుకు వీలుగా పంటలవారీగా సేంద్రియ వ్యవసాయం చేస్తూ ఇంకా సాంప్రదాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న ప్రాంతాలను స్పష్టంగా చూపే పటాన్ని రైతు చూపించారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 20. | మార్కెటుకీ ఇంటికోసం సాగు చేస్తున్న ప్రధాన పంటలను రాయండి. అవసరమైతే అదనపు కాగితాన్ని ఉపయోగించండి | | |

| పంటపేరు | విస్తీర్ణం (లేదా మొక్కల సంఖ్య | ఇంటికీ మార్కెటుకి రెండింటికీ | ఆశిస్తున్న దిగుబడి | యాజమాన్యం సేంద్రియ/ మార్పులో ఉంది / ఎన్పియం) |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

## విత్తనాలు, నారు

| | | | |
|---|---|---|---|
| 21. | అందుబాటులో ఉన్నప్పుడు రైతులు సేంద్రియ విత్తనాలు వాడుతున్నారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 22. | తాను పండించే పంట విత్తనాలు **జన్యుపరంగా మార్పిడి చేసినవి కాదని** రైతుకు ఖచ్చితంగా తెలుసా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 23. | తాను విత్తిన విత్తనాలు **రసాయన పదార్థంతో నిషిద్ధ శుద్ధిచేసినవి కావని** రైతు ఖచ్చితంగా చెప్పగలరా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 24. | ఈ ప్రశ్న వార్షిక పంటలకు మాత్రమే వర్తిస్తుంది<br>నారు/మొక్కలను రైతు కొన్నట్లయితే అవి సేంద్రియ పద్ధతిలో పెంచినవేనని నిర్ధారించుకున్నారా --- లేదా సేంద్రియం కాని మొక్కలను ఉపయోగించటానికి వారి ప్రాంతీయ సంఘం అమోదించిందా | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

## సాధారణ నేల ఆరోగ్యం

| | | | |
|---|---|---|---|
| **25.** | పొలంలో నడుస్తుండగా భూమి కోతకు గురి అయిన ప్రదేశాలు మీకు ఎన్ని కనిపించాయి? ఉజ్జాయింపుకు సంఖ్య చెప్పండి | | |
| 26. | వచ్చే పంటకాలం నాటికి నేల కోతను తగ్గించేందుకు తాను ఏమి చేసేది రైతును వివరించమనండి | | |
| 27. | పంట మార్పిడి అవసరాన్ని గుర్తించి, ఆ పద్ధతులను కొనసాగిస్తున్నారా | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 28. | పంట ఆరోగ్యంగా కనిపించిందా | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 29. | ముఖ్యమైన పంటమార్పిడి పద్ధతుల జాబితా, అంతర పంటల సాగు పద్ధతులు తెలిసి ఇప్పుడు ఏవి కనిపిస్తున్నాయో తెలపండి; మిశ్రమ పంటలను కూడా చేర్చండి. | | |

## సహజవనరులు

| | | | |
|---|---|---|---|
| 30. | వ్యవసాయంలో జీవ వైవిధ్య ప్రాముఖ్యత రైతుకు తెలుసా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 31. | జీవ వైవిధ్యాన్ని, వన్యప్రాణుల ఆవాసాలను పెంపొందించే విధంగా రైతు ఆచరణాత్మకంగా వ్యవహరించిన ఉదాహరణలేమైనా కనిపించాయా? (ఉదాహరణకు పొలంలో లాభదాయకమైన మొక్కల మధ్య కొంత భాగాన్ని వదిలి వేయడం వంటివి.) | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 32. | రైతుతో చర్చ, పొలం పరిశీలన ద్వారా పొలంలో సాగు పద్ధతులలో జీవవైవిధ్యాన్ని పెంపొందించేందుకు రైతు అనుసరించిన పద్ధతులు ఏమిటో తెలపండి. | | |
| 33. | జలవనరులను పరిరక్షించుకోవలసిన అవసరం పై రైతుకు స్పష్టమైన అవగాహన ఉందా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 34. | పంట అవశేషాలను కాల్చివేస్తున్నట్లయితే తప్పని సరిగా అవసరమైనప్పుడే కాలుస్తున్నారా(ఉదాహరణకు తెగులు నిర్మూలనకు)? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

### పొలంలో పశువులు

| | | | |
|---|---|---|---|
| 35. | జాతులు జాబితా, ఒక్కోజాతి సంఖ్య | | |
| 36. | పశువులన్నీ చక్కగా ఆరోగ్యంగా ఉన్నాయా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 37. | పశువులు కొట్టం శుభ్రంగా ఉందా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 38. | పాల ఉత్పత్తిని పెంచేందుకు కృత్రిమ ఉత్ప్రేరకాలు (ఫైటోసిన్/ఆక్సిటోసిన్/హార్మోనును) వినియోగించడంపై నిషేధం ఉందని రైతుకు తెలుసా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 39. | పశువులకు స్థానిక నాటు మందులను వాడారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 40. | పశువులను వ్యవసాయ పనులకు ఉపయోగిస్తున్నారా | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

## పోషకాల యాజమాన్యం, భూసారానికి సంబంధించిన ఉత్పాదకాలు

41. పోషకాలు, భూసార యాజమాన్యంలో కింది వాటిల్లో తమకు ముఖ్యమని రైతు పేర్కొన్న వాటికి టిక్కు పెట్టండి.

- ☐ పచ్చిరొట్ట ఎరువులు
- ☐ పంటమార్పిడి
- ☐ నేలను కప్పి ఉంచే పంటలు
- ☐ మిశ్రమ పంటలు
- ☐ సొంతంగా తయారు చేసుకున్న ఎరువు
- ☐ పంటపై పిచికారి చేసే ద్రావకాలు
- ☐ పెంటపోగు ఎరువు
- ☐ నేలను బాగు చెయ్యడానికి వాడే పదార్థాలు
- ☐ బయటినుంచి కొన్న ఎరువు
- ☐ బయోడైనమిక్ ఎరువులు
- ☐ వానపాముల ఎరువు
- ☐ మొక్కల అవశేషాలను కలియ దున్నడం
- ☐ మల్చింగ్
- ☐ తయారుచేసిన సేంద్రీయ పదార్థాల కొనుగోలు
- ☐ సూక్ష్మజీవుల ద్రావకాల తయారీ, పంచగవ్య, అమృతకరైసల్, అమృతపానీ, బీజామృతం, జీవామృతం వంటి వాటితో సహా *(ఉపయోగించిన దాని   కింద గీత గీయండి)*

42. బయటి నుంచి కొన్న భూసార ఉత్పాదకాలను పేర్కొనమని రైతుని అడగండి.
*రైతు పేర్కొన్నది ఏదైనా సేంద్రియ వాడకానికి ఆమోదించిందో కాదో మీకు తెలియనప్పుడు దానికి కేటాయించిన స్థలంలో ? పెట్టండి. తనిఖీ పుస్తకం చివరలో దాని గురించి లేబిల్ పైన ఉన్న / దాంట్లోని దినుసుల సమాచారాన్ని ఇవ్వండి. ఆ తరువాత దీనిని సమీక్షించడం తేలిక అవుతుంది.*

| ఉత్పాదకం పేరు, వివరణ | ఏ పంటల మీద ఉపయోగించారు | ఉపయోగించిన మోతాదు (ఎంత? ఎన్నిసార్లు) | ఎక్కడిది | సేంద్రియ మైనదిగా ఆమోద పొందిందా |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

| | | | |
|---|---|---|---|
| 43. | మానవ వినియోగానికి సంబంధించిన పంటల పై పశువుల పచ్చి పేడ వాడినప్పుడు దానిని పంటను బట్టి కోతకి 90 రోజుల లేదా 120 రోజుల ముందు వేశారు | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

## కలుపు మొక్కల యాజమాన్యం

| | |
|---|---|
| 44. | రైతు క్షేత్రంలో ముఖ్యమైన కలుపు మొక్కలను పేర్కొనండి |
| 45. | కలుపు యాజమాన్యానికి రైతు ఉపయోగించే పద్ధతి పై టిక్కు పెట్టండి |
| | ☐ పంట మార్పిడి ☐ మల్చింగ్ ☐ స్టేల్‌సీడ్ బెడ్డింగ్<br>☐ చేతితో తియ్యడం ☐ కలుపు పరికరాలు<br>☐ ఇతరాలు (వాటిని వివరించండి) |

## పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం

| | |
|---|---|
| 46. | రైతు క్షేత్రంలో ముఖ్యమైన పురుగులు, తెగుళ్ళ సమస్యలు పేర్కొనండి: |
| 47. | పురుగులు, తెగుళ్ళ నియంత్రణకు ఏ ముందు జాగ్రత్త చర్యలను రైతు పాటిస్తున్నారు: |
| | ☐ పంటమార్పిడి ☐ మిశ్రమ పంటలు ☐ దుక్కి సమయం<br>☐ మొక్కల మధ్యదూరం ☐ నిరోధక శక్తి గల రకాలను వాడడం<br>☐ ఇతరాలు (వివరించండి) |
| 48. | పురుగులు, తెగుళ్ళ యాజమాన్యానికి రైతు వాడిన ద్రావకాలను పేర్కొనమనండి<br>రైతు పేర్కొన్నది ఏదైనా సేంద్రియ వాడకానికి ఆమోదించిందో కాదో మీకు తెలియనప్పుడు దానికి కేటాయించిన స్థలంలో ? పెట్టండి. తనిఖీ పుస్తకం చివరలో దాని గురించి, లేబిల్ పైన ఉన్న / దాంట్లోని దినుసుల సమాచారాన్ని ఇవ్వండి. ఆ తరువాత దీనిని సమీక్షింతడం తేలిక అవుతుంది. |

| ఉత్పాదకం పేరు, వివరణ | ఏ పంటల పై వాడారు | ఉపయోగించిన మోతాదు (ఎంత? ఎన్నిసార్లు) | ఎక్కడిది | సేంద్రియ మైనదిగా ఆమోద పొందిందా |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

| | | | |
|---|---|---|---|
| 49. | ముందస్తు చర్యలు చేపట్టిన తరువాతే పురుగులు, తెగుళ్ళ యాజమాన్యానికి రైతు ద్రావకాలు వాడుతున్నారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

## ఒకే రైతు సేంద్రియ క్షేత్రం, సేంద్రియం కానిది కలిగి ఉండడం, వాటికి మధ్య ఉండాల్సిన దూరం

| | | | |
|---|---|---|---|
| 50. | జన్యుమార్పిడికి గురయిన జీవులతో, అటువంటి పంటల విత్తనంతో కలుషితం అయ్యే ప్రమాదాల గురించి రైతుకు తెలుసా | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 51. | చుట్టు పక్కల / సమీప పొలాలలో జన్యుమార్పిడికి గురయిన విత్తనాలు వేసిందీ, లేనిదీ తెలుసా, దానిని సరిచూశారు | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 52. | పక్కరైతుల రసాయనిక పిచికారీలు లేదా జన్యుమార్పిడికి గురయిన విత్తనాలను ఉపయోగిస్తుంటే సేంద్రియ ఉత్పత్తి చేపడుతున్న పంటలు ప్రభావితం కానంత (రసాయనిక పిచికారీలు, జన్యు మార్పిడి పంటలతో పరపరాగ సంపర్కం చెందటం) దూరం మధ్యలో ఉందా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 53. | సేంద్రియ పంట, కాని పంట మధ్య ఉన్న పంటను ధృవీకృతమైన సేంద్రియ పంటలతో కలపకుండా వేరుగా నిల్వ చేసి అమ్ముతున్నారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 54. | ఒకే రైతు సేంద్రియ పద్ధతులు, రసాయనిక పద్ధతులు వేరు వేరు భూములలో పాటిస్తుంటే నిషిద్ధ రసాయనాలను సేంద్రియ ఉత్పాదకాల కంటే వేరుగా తాళం ఉన్న బీరువాలో ఉంచుతున్నారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 55. | వ్యవసాయ క్షేత్రంలో కూలీలు ఉంటే రైతు వారికి అనుమతించిన, నిషేదించిన పదార్థాల గురించి, దేనిని ఎక్కడ ఉపయోగించాలి అన్నది స్పష్టంగా వివరించారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 56. | పరికరాలను పరిశీలించడం ద్వారా, రైతుతో మాట్లాడడం ద్వారా వాటిని శుభ్రపరిచే చర్యలు నిషిద్ధ పదార్థాలవల్ల కలుషితం కావటాన్ని నివారిస్తున్నాయా? (ఉదాహరణకు పిచికారి పరికరాలను కడిగినప్పుడు ఆ నీళ్లు సేంద్రియ మడులలోకి వేళ్ళకుండా ఉండడం) | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

## కోత తరువాత, పంట నిల్వ

| | | | |
|---|---|---|---|
| 57. | తమ ఉత్పత్తులను నిల్వ చెయ్యటానికి శుభ్రమైన సంచులు వంటివి ఉపయోగించాలని రైతుకు తెసుసా? (ఉదాహరణకు ఎరువుల సంచులలో ఏమీ నిల్వ చేయకూడదు) | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 58. | సేంద్రియ పద్ధతిలో, రసాయనిక పద్ధతిలో పండించిన ఉత్పత్తులను వేరు చేసే విధానం రైతుకు ఉందా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 59. | ఉత్పత్తులు అమ్మిన వాటి రికార్డును రైతు నిర్వహిస్తారా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |
| 60. | నిల్వ చేసిన ప్రాంతాలు శుభ్రంగా ఉన్నాయా? పురుగులు, పక్షులు, ఎలుకలు, ఇతర సమస్యలు లేకుండా ఉన్నాయా? | ☐ అవును<br>☐ వర్తించదు | ☐ కాదు |

## మార్కెటింగ్ వివరాలు

| | | | | |
|---|---|---|---|---|
| 61. | తమ ప్రధాన పంటలను రైతు ఎలా అమ్ముతారో సారాంశం తీసుకోండి | | | |
| | ఉత్పత్తి / పంట / పేరు | నేరుగా అమ్మిన శాతం | తిరిగి అమ్మేవాళ్లు | పంపిణీదారులు |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

## తనిఖీ సారాంశం

| |
|---|
| తోటివారి తనిఖీ చెయ్యటానికి రూపొందించిన ఈ ప్రశ్నా పత్రంలో 'కాదు' అన్న సమాధానం వస్తే ఆలోచించాల్సిన అంశాన్ని సూచిస్తుంది. 'కాదు' అని సమాధానం వచ్చిన వాటిని ఇక్కడ వివరించండి |
| |
| |
| |
| |
| |
| |
| |

| |
|---|
| సేంద్రియ పద్ధతుల్లో అనుమతిస్తారో, లేదో అన్న అనుమానం ఉన్న రైతు వాడిన ఉత్పత్తులు, పదార్థాలను ఇక్కడ పేర్కొనండి<br>**ఉత్పత్తి, దానిలోని దినుసులు / లేబిల్‌పై ఉన్న సమాచారం :** |
| |
| |
| |
| |

ఈ సంవత్సరం సేంద్రియ ధృవీకరణ లభించినప్పటికీ రైతు మెరుగుపరుచుకోవల్సిన వాటిపై తోటివారి సమీక్ష బృందం చేసే సిఫారసులు ఏమైనా ఉన్నాయా?

**ధృవీకరణ జారీచేయడంపై తోటివారి సమీక్ష బృందం అంతిమ నిర్ణయం తీసుకోదు. అయితే తనిఖీ పూర్తియిన తరువాత మీరు ఏం సిఫారసు చేస్తారు?**

- ☐ పూర్తి ధృవీకరణ
- ☐ మార్పు క్రమంలో ఉన్న ధృవీకరణ
- ☐ సూచించిన చర్యలను రైతులు పాటించి వచ్చే సంవత్సరం ధృవీకరణకు ధరఖాస్తు చేసుకోవాలి.

తనిఖీ చేసిన తేది ____________________

తనిఖీ చెయ్యటానికి ఎంత సమయం పట్టింది ____________________

తనిఖీ పత్రాన్ని నింపటానికి ఎవరు బాధ్యత తీసుకున్నారు ____________________

____________________

ఈ తనిఖీలో పాల్గొన్న తోటి తనిఖీదారుల పేర్లు, సంతకాలు :

____________________

____________________

____________________

____________________

____________________

తనిఖీ చేసిన తేది: ____________________

# స్థానిక బృందం రికార్డులు

ప్రతి స్థానిక బృందం ఒఫాయ్ బృందాలు తనిఖీ చెయ్యటానికి వీలుగా ఈ కింద పేర్కొన్న పత్రాలను ఒక బాక్సు ఫైలులో నిర్వహించాలి. ఈ బాక్స్ ఫైలులో కింద పేర్కొన్నవి ఎల్లప్పుడూ తప్పనిసరిగా ఉండాలి.

1. స్థానిక బృందం కోడ్ నెంబరు చిరునామా / సంప్రదించే వివరాలు, బృందంలో ఎవరిని సంప్రదించాలి (కన్వీనరు) అన్న వివరం కూడా ఉండాలి. కన్వీనరే ఈ బాక్స్ ఫైలు నిర్వహణకు బాధ్యత వహిస్తారు.

   ఇదే కాగితంలో ఈ స్థానిక బృందం నేపథ్యం గురించి ఒక పేరా ఉండాలి: ఎప్పుడు ఏర్పడింది వంటి వివరాలు

2. స్థానిక బృంద సభ్యుల పేరు, చిరునామాలు వరసలో స్పష్టంగా రాయాలి.

3. సేంద్రియ రైతు సభ్యులు ప్రతిజ్ఞ పై సంతకం చేసిన కాగితాలు (అసలు పత్రాలు)

4. ఒఫాయ్ మౌలిక ప్రామాణికాల పత్రం అందినట్లు తెలియ చేసే స్థానిక బృంద సభ్యుల సంతకాలు ఉన్న పత్రం

5. స్థానిక బృంద సమావేశాలు నిర్వహించిన తేదీలను తెలియచేసే పత్రం

6. తోటి అంచనా దారుల సందర్శనల తేదీలు, వివరాలు తెలియచేసే పత్రాలు

7. వ్యక్తిగత తోటి అంచనాదారుల పత్రాలు (నింపినవి)

8. తోటి అంచనాదారుల నివేదికల సారాంశం (స్థానిక బృందానికి సంబంధించిన ప్రాంతీయ సంఘానికి పంపించటానికి)

9. స్థానిక బృందం ఆమోదించిన ధృవీకృత సేంద్రియ రైతులు లేదా వ్యవసాయ క్షేత్రాల జాబితా.

10. వివిధ అంశాలు

# PGS India National Council as of April 15, 2007

ఈ కింద పేర్కొన్న సంస్థలు పి.జి.యస్ ఆర్గానిక్ ఇండియా కౌన్సిల్ సభ్యులుగా గుర్తించడం జరిగింది మరియు ఈ పద్ధతిని వారి ప్రాంతాలలో అమలు చేయటానికి సహకరిస్తారు.

| | |
|---|---|
| **Shri. Mathew John**<br>Keystone Foundation<br>Groves Hill Road, P B 35<br>Kotagiri 643217<br>Nilgiris, Tamil Nadu<br>India<br>Mathew@keystone_foundation.org<br>www.keystone_foundation.org | **Smt. Sonali Bisht,**<br>INHERE<br>Masi Bazar,<br>Masi 263658<br>Uttaranchal<br>011 22713469, 05966 257374, 257217, 246342<br>inhere@rediffmail.com,<br>inhereMasi@rediffmail.com |
| **Dr. Claude Alvares**<br>OFAI<br>G-8, St. Britto's Apartments,<br>Feira Alta, Mapusa<br>Pin 403 507 Goa<br>08322255913<br>admin@ofai.org | **Ms. Niranjana Maru**<br>Alternative Agriculture Resource Centre<br>Chetna Vikas<br>P.O Gopuri Wardha 442001<br>Maharashtra, India<br>07152-241931, 240806, 240004<br>chetna_wda@sancharnet.in |
| **Shri. Joy Daniel**<br>Institute for Integrated Rural Development (IIRD)<br>Nakshatrawadi,<br>Aurungabad 431002<br>Maharashtra<br>India<br>0240 2376336, 2376828<br>jdaniel@iird.org, www.iird.org.in | **Ms. Mary Vattamattam**<br>Timbaktu Collective<br>C K Pally Village,<br>Ananthapur 515 101<br>Andhra Pradesh, India<br>08559-240335, 240339, 240149, 240337<br>9441417444<br>mary@timbaktu.org. |

మరిన్ని వివరముల కొరకు పి.జి.యస్ ఆర్గానిక్ ఇండియా కౌన్సిల్ వారి వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.
website:www.pgsorganic.in

# ఒఫాయ్ మూడవ పార్టీ విధానం

ఒఫాయ్ తన సభ్యులకు పి.జి.యస్‌తో పాటు తమ వ్యవసాయ క్షేత్రాలకు 'మూడవ పార్టీ విధానాన్ని' అనుసరించి సేంద్రియం అన్న ధృవీకరణ పత్రాన్ని పొందే ప్రత్యామ్నాయాన్ని కూడా అందిస్తుంది. ఈ అంచనా విధానంలో ఆ ప్రాంతం బయటి నుంచి వచ్చిన వ్యక్తి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి తన నివేదికను అందిస్తారు.

ఇతర సేంద్రియ వ్యవసాయ ధృవీకరణ విధానాల మాదిరి కాకుండా ఒఫాయ్ ధృవీకరణ విధానం శిక్షిత సేంద్రియ రైతుల ద్వారా చేపట్టబడుతుంది. సొంతంగా సేంద్రియ వ్యవసాయ విధానాలను పాటించని వారిని వ్యవసాయ తనిఖీదారులుగా ఒఫాయ్ అంగికరించదు. ఒఫాయ్ 'మూడవ పార్టీ విధానం'లో అత్యంత ఆకర్షణీయమైన అంశం ఇదే.

అయితే ఈధృవీకరణ విధానం పి.జి.యస్ కింద స్థానిక బృందంగా ఏర్పడటానికి వీలు లేని మూరుమూల ఉండే వ్యవసాయక్షేత్రాలకే ఉపయోగకరంగా ఉంటుంది.

'మూడవ పార్టీ విధానాన్ని' అనుసరించి అంచనా వేయటానికి ఒఫాయ్ ఇటీవల సేంద్రియ ధృవీకరణకు తనదైన మార్గదర్శినిని తయారు చేసింది. దీనిని కేంద్ర, రాష్ట్ర సెక్రటేరియట్‌ల నుంచి తెప్పించుకోవచ్చు.

అన్ని సంబంధిత పత్రాలను **www.ofai.org** నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఒఫాయ్) గురించి

దేశంలోని గ్రామస్థాయి సేంద్రియ రైతుల ఏకైక సంస్థ ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఒఫాయ్)

భారతదేశంలో వ్యవసాయం ఇప్పటికీ అనేక చిన్న రైతులకు జీవనాధారంగా ఉంది; ఒఫాయ్ సభ్యత్వం ఈ వాస్తవికతను ప్రతిబింబిస్తుంది.

సంస్థకి సంబంధించి నిర్ణయాత్మక స్థానాల్లో మహిళా రైతుల క్రియాశీల భాగస్వామ్యానికి ఒఫాయ్ కట్టుబడి ఉంది. మహిళల భాగస్వామ్యం తప్పనిసరి, సంస్థ బైలాస్‌లో ఇది పొందుపరచబడి ఉంది.

ఈ సంస్థని దాదాపు అయిదేళ్ళ క్రితం సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1860 ప్రకారం నమోదు చేశారు. సేంద్రియ రైతులతో విస్తృత చర్చలు చేసిన తరువాత సంస్థ మెమొరాండంని రూపొందించి, ఆమోదించారు. ఈ విధంగా చూస్తే సేంద్రియ వ్యవసాయం కోసం, దాని ప్రోత్సాహం కోసం భారతదేశంలో ఒఫాయ్‌కి ప్రత్యేక స్థానం ఉంది.

దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సాహించడం సంస్థ ప్రధాన ఉద్దేశం, ఈ ఉద్దేశానికి అనుగుణంగా తగిన చర్యలను ఇది చేపడుతుంది.

దేశీయ వినియోగదారుల కోసమే సేంద్రియ పద్ధతిలో సాగు చేశారన్న హామీ ఇవ్వడానికి ఒఫాయ్ లేబిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. సేంద్రియ ఉత్పత్తుల ఎగుమతులతో తలమునకలు కాకూడదని సంస్థ ముందుగానే నిర్ణయించుకుంది.

సేంద్రియ వ్యవసాయం పై ఒఫాయ్ ఇంగ్లిషులో ***'ద లివింగ్ ఫీల్డ్'*** అన్న పేరుతో హిందీలో ***'శశ్యశ్యామల'*** అన్న పేరుతో ఒక పత్రికను నడుపుతోంది.

ఒఫాయ్ వెబ్‌సైట్: **www.ofai.org** ఈమెయిల్: **admin@ofai.org**

## సంస్థ సభ్యత్వం ధరఖాస్తు ఫారం

# ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

***(సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1860 కింద రిజిష్టరు చేయబడిన సంస్థ)***

*రిజిష్టరు అయిన చిరునామా:*
జి - 8, సేంట్ బ్రిట్టోస్ అపార్ట్‌మెంట్స్, ఫియరా ఆల్టా
మపూసా 403 507, గోవా
ఫోను: 91-832-2255913, ఫోను / ఫ్యాక్స్: 91-832-2263305
ఈమెయిల్: **admin@ofai.org** వెబ్‌సైట్: **www.ofai.org**

నేను ________________________ వయస్సు ________ స్త్రీ / పురుషులకు ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో సభ్యత్వం తీసుకోవాలని అనుకుంటున్నాను. సభ్యత్వ రుసుం దీనితో పాటు పంపిస్తున్నాను.

నా పూర్తి సరైన చిరునామా (ఉంటే ఈమెయిల్, ఫోనుతో సహా)

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

ఈ దిగువ కోవలో నేను సభ్యత్వానికి అర్హుడిని / అర్హురాలిని (ఒక దాని కింద గీత గీయండి)

అ) సేంద్రియ రైతు

ఆ) సేంద్రియ ఆహార ఉత్పత్తి చేస్తున్న కంపెనీ / సంస్థ / ట్రస్టు

ఇ) హరిత దుకాణం (సేంద్రియ ఉత్పత్తులు అమ్ముతున్న దుకాణాలకే పరిమితం)

ఈ) హరిత వ్యాపారి (సేంద్రియ ఉత్పాదకాలు సరఫరా చేసేవారికి కూడా వర్తిస్తుంది)

ఉ) సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహకుడిని / ప్రోత్సాహకురాలిని

ఊ) సేంద్రియ ఉత్పత్తుల వినిమయదారుడిని / వినిమయదారురాలిని.

సంస్థ ఉద్దేశాలను పరిపూర్ణం చేయటంలో నాకు సమయం ఉన్నప్పుడు, సంస్థ కోరినప్పుడు సహాయపడగలను. ఈ దిగువ పేర్కొన్న విధాలుగా నేను సహాయపడగలను.

దరఖాస్తుదారు పేరు, సంతకం

**దరఖాస్తుదారులకు వివరాలు:**

**సంస్థ బైలాస్ ప్రకారం సభ్యత్వ రుసుం:**

| | | |
|---|---|---|
| వ్యక్తులు | : | సంవత్సరానికి 100 రూపాయలు |
| లాభాపేక్ష లేని సంస్థలు | : | సంవత్సరానికి 1000 రూపాయలు |
| కంపెనీలు, భాగస్వామ్యాలు | : | సంవత్సరానికి 5000 రూపాయలు |

సభ్యులందరికీ మొదటి సంవత్సరంలో 'ద లివింగ్ ఫీల్డ్' పత్రిక 4 సంచికలు ఉచితంగా అందుతాయి.

రశీదు ఇచ్చిన తేదీ నుంచి సభ్యత్వం సంవత్సరం పాటు ఉంటుంది. ఒక సంవత్సరం కంటే ఎక్కువ ముందుగానే సభ్యత్వం కట్టవచ్చు. దిగువ పేర్కొన్న ఒఫాయ్ సెక్రటేరియట్‌లో సభ్యత్వ రుసుం నేరుగా కట్టవచ్చు.

**ఆంధ్రప్రదేశ్:**

డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ
101, కిషన్ రెసిడెన్సీ, రోడ్ నెం.5 బేగంపేట్
హైదరాబాద్ 500016
ఫోన్: 040-27764577 - 27764744
ఈ-మెయిల్ : **hyd2_ddsppvr1@sancharnet.in**
**ddshyderabad@gmail.com**